నవభూమి

## అత్యాధునిక రంగాల్లో నైపుణ్యాలు పెంచుకోవాలి

- జేఎన్‌టీయూహెచ్ వీసీ డాక్టర్ కిషన్‌కుమార్ రెడ్డి
- ర్యాగింగ్ పట్ల కఠినంగా ఉంటాం
- యూనివర్సిటీ కళాశాలలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే-2025'





కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, నవంబర్ 26: కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి డాక్టర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి సూచించారు. జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం జేఎన్ ఆడిటోరియంలో 'ఫ్రెషర్స్ డే-2025' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ డాక్టర్ కిషన్‌కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలికిన ఆయన.. క్యాంపస్‌లో శాంతి, సామరస్యాలను కాపాడాలన్నారు. ర్యాగింగ్ విషయంలో విశ్వవిద్యాలయం 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తోందని స్పష్టం చేశారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. జర్మనీలో ఉన్నత విద్యావకాశాలను అందిపుచ్చుకునేందుకు అక్కడి వర్సిటీలతో ఉన్న ఒప్పందాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులలో సామర్థ్య నిర్మాణంపైన ఎక్కువ దృష్టి సారించాలని కోరారు.

**లక్ష్య సాధనకు కృషి చేయాలి**

రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల కళాశాల వారసత్వాన్ని విద్యార్థులు ముందుకు తీసుకెళ్లాలని, బాధ్యతాయుతమైన నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. వర్సిటీ పరిపాలన పూర్తిగా విద్యార్థి కేంద్రీకృతంగా సాగుతోందని, లక్ష్య సాధనలో కౌటిల్యుని నీతిని (సామ, దాన, భేద, దండోపాయాలు) స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు పలికారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సమస్యలేమైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రఘురామ్, సీఆర్‌సీ చైర్‌పర్సన్ డాక్టర్ వి.పార్వతి, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.

నవభూమి

## వర్షపు నీటి సంరక్షణపై క్షేత్ర స్థాయి అధ్యయనం

- జేఎన్‌టీయూహెచ్‌లో ఎంఈఎస్ అధికారుల పర్యటన
- వర్సిటీలో అమలవుతున్న 'జీరో డిశ్చార్జ్' విధానంపై ఆసక్తి



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, నవంబర్ 26: వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందించేందుకు జేఎన్‌టీయూహెచ్ అనుసరిస్తున్న విధానాలు ఆదర్శంగా ఉన్నాయని మిలిటరీ ఇంజనీర్ సర్వీస్ (ఎంఈఎస్) అధికారులు పేర్కొన్నారు. తమ 40 వారాల ఇండక్షన్ శిక్షణలో భాగంగా.. కొత్తగా నియమితులైన 50 మంది ఎంఈఎస్ గ్రూప్ 'ఎ' ప్రొబేషనరీ అధికారులు బుధవారం జేఎన్‌టీయూహెచ్ ప్రాంగణాన్ని సందర్శించారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ) జల వనరుల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ఈ క్షేత్ర స్థాయి అధ్యయన యాత్ర సాగింది. ఈ సందర్భంగా వర్సిటీ జల వనరుల విభాగం ప్రొఫెసర్, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.గిరిధర్ అధికారులకు క్యాంపస్‌లోని నీటి సంరక్షణ నిర్మాణాలను చూపించారు. సుమారు 16 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు, రీఛార్జ్ స్ట్రక్చర్లు నేటికీ ఎలా పనిచేస్తున్నాయో వివరించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా వర్సిటీని 'జీరో డిశ్చార్జ్ క్యాంపస్'గా మార్చేందుకు చేస్తున్న కృషిని వారికి తెలియజేశారు. క్యాంపస్‌లో వాన నీటిని బయటకు పోకుండా భూమిలోకి ఇంకేలా చేస్తున్న ఏర్పాట్లను భావి ఇంజినీరింగ్ అధికారులు ఆసక్తిగా పరిశీలించి అభినందించారు.

నవభూమి

## పెన్షనర్ల సంక్షేమానికి పెద్దపీట

- జేఎన్‌టీయూలో అసోసియేషన్ కార్యాలయ గది ప్రారంభం
- సమస్యలను పరిష్కరిస్తున్నాం
- ఉపకులపతి డాక్టర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి





కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, నవంబర్ 26: విశ్వవిద్యాలయం అభివృద్ధిలో భాగస్వాములైన విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నట్లు జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి డాక్టర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి తెలిపారు. జేఎన్‌టీయూహెచ్ నాన్ టీచింగ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యకలాపాల కోసం క్యాంపస్‌లో కేటాయించిన నూతన గదిని (సౌకర్యాన్ని) బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వర్సిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పాలనాపరమైన మార్పులను పెన్షనర్లకు వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పెన్షనర్లు ఎప్పటి నుంచో కోరుతున్న పే స్లిప్పుల జారీ సమస్యను పరిష్కరించడంతో పాటు, వారి సమావేశాల కోసం క్యాంపస్‌లో స్థలాన్ని కేటాయించామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇతర విజ్ఞప్తులను ప్రస్తుతం సమీక్షిస్తున్నామని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ...కు కృషి

- జేఎన్‌టీయూ జలవనరుల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంవీఎస్ఎస్ గిరిధర్



## ...లో ఫ్రెషర్స్ డే వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబర్ 26 : జేఎన్‌టీయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యూసీఈఎస్‌టీహెచ్)లో బుధ...





**జేఎన్‌టీయూహెచ్‌లో నివాళులర్పిస్తున్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి తదితరులు**

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

## జెఎన్‌టియూహెచ్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే 2025 వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ (యూసిఇసి ఈ ఎస్ టి హెచ్ ) జె.ఎన్.టీ యూ హెచ్ ఆడిటోరియంలో ఫ్రెషర్స్ డే 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మొదటి, రెండవ సంవత్సరం బి.టెక్ విద్యార్థులు వివిధ విభాగాల థీమ్‌లను ప్రదర్శించారు. పాటలు, నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ప్రారంభ కార్యక్రమానికి వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, యుసిఇఎస్‌టిహెచ్‌లో అడ్మిషన్ పొందిన నూతన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వారి ప్రయత్నాలను, సహనాన్ని అభినందించారు. ర్యాగింగ్ పట్ల జెఎన్‌టియుహెచ్ జీరో టాలరెన్స్ విధానాన్ని కలిగి ఉందని, క్యాంపస్‌లో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని, మాదకద్రవ్యాల జోలికి వెళ్ళరాదని విద్యార్థులకు సూచించారు. కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని, వారి సాఫ్ట్ స్కిల్స్‌ను కూడా మెరుగుపరచుకోవాలని ఆయన విద్యార్థులను అభ్యర్థించారు. ప్రస్తుత ప్రపంచ దృశ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, జర్మనీలో ఉన్నత విద్యా అవకాశాలను అన్వేషించాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. జర్మన్ విశ్వవిద్యాలయాలతో ఇప్పటికే ఉన్న అవగాహన ఒప్పందాల గురించి ప్రస్తావించారు. బోధనా అధ్యాపకులు విద్యార్థులలో సామర్థ్య నిర్మాణంపై ఎక్కువ దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ప్రిన్సిపాల్ యుసిఇఎస్టిహెచ్ డాక్టర్ జి.వి. నరసింహా రెడ్డి విద్యార్థులు క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న వివిధ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఒకరికొకరు ఆరోగ్యకరమైన సంబంధాలను పెంపొందించుకోవాలని క్యాంపస్‌ను ర్యాగింగ్ రహితంగా ఉంచాలని ఆయన కోరారు. సోషల్ మీడియాలో బాధ్యతాయుతమైన



ప్రవర్తనను పెంపొందించుకోవాలని, ఏవైనా ఫిర్యాదులను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రఘురామ్, సిఆర్‌సి చైర్‌పర్సన్ డాక్టర్ వి. పార్వతితో కలిసి వేడుకకు వచ్చిన ప్రముఖులను స్వాగతించారు. విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

# వర్సిటీలు వ్యాల్యూస్ సెంటర్లుగా మారాలి

## ○ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్,వెలుగు:** రాజ్యాంగం మన జీవన విధానమని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. బుధవారం మాసబ్ ట్యాంక్‌లోని కౌన్సిల్ ఆఫీసులో 'రాజ్యాంగ దినోత్సవం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగ పీఠికలో ఉన్న గొప్ప విలువలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ లో నాన్ క్రెడిట్ కోర్సుగా 'రాజ్యాంగం' ఉందని.. దీన్ని క్రెడిట్ కోర్సుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.